నమస్తే తెలంగాణ CLASSIFIED

**WANTED**

jobs Apply Now!

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

★ *హైదరాబాద్* నందు వృద్ధులను *వారి ఇంట్లోనే ఉండి* చూసుకోవడానికి వర్కర్స్ కావలెను. ఉచిత వసతి, భోజనం. జీ: 15-25 వేలు, ఏజెంట్ కమీషన్: 3-5 వేలు, M/F, 20-50 సం||లు. *హేమ హోమ్ హెల్త్‌కేర్*-7330746999.
NT-320244-All

**DISTRIBUTORS WANTED**

★ Wanted 4G బ్రాండ్ పరోటా (Parota) ప్యాకెట్స్ మార్కెటింగ్ మరియు సేల్స్ కొరకు మండలాలు మరియు జిల్లాల వారీగా డిస్ట్రిబ్యూటర్లు కావలెను. 8074422844.
NT-320905-All

**PLOT FOR SALE**



★ భువనగిరి YTDA అప్రూవ్డ్ ప్లాట్స్ బసవపూర్ రిజర్వాయర్ ఎదురు 160 అడుగుల రోడ్డు ఫేసింగ్‌తో 500 Mtrs to RRR 60% Bank Loan. సంప్ర|| సెల్: 7382143246
NTK-316679

**BUSINESS OFFER**



★ మా ఫ్రాంచైజీ ద్వారా ఇంట్లో ఉంటూ Onlineలో మా Products Sales చేస్తూ రోజుకు 1500 to 2000 వరకు సంపాదించుకోండి. Investment: 35,000/-. 8885714703.
NT-320361-All

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

# పోలింగ్ సిబ్బంది జరపైలం

- నియమావళి ఉల్లంఘిస్తే జైలు శిక్షే
- ఎన్నికల కమిషన్ కఠిన నిర్ణయం

**సాధారణ ఎన్నికల్లో పాల్గొనబోతున్న పోలింగ్ సిబ్బంది జాగ్రత్తగా ఉండాల్సిందే. గతంలో మాదిరిగా నిర్లక్ష్యంగా వ్యవహరించడం, అభ్యర్థుల కొమ్ముకాయడం వంటివి చేస్తే వారిని జైలుకు పంపించేందుకు ఎన్నికల కమిషన్ కఠిన నిర్ణయం తీసుకుంది. అలాగే, అభ్యర్థులు గానీ.. ఇతరులెవరైనా ఎన్నికల సంఘం సూచనలు పాటించకుంటే వారిపైనా చర్యలు తప్పవనే సంకేతాలు విడుదల చేస్తోంది. ఎలాంటి చిన్న తప్పు దొరికినా కఠిన చర్యలు తీసుకునేందుకు ఉద్యుక్తమవుతోంది.**

**- కలెక్టరేట్, నవంబర్ 11**

సాధారణ ఎన్నికల్లో భాగంగా ఎన్నికల అధికారులు గానీ, సిబ్బంది గానీ ఓటర్లను ప్రభావితం చేసినట్లు తగిన ఆధారాలతో దొరికితే ఆరు నెలల పాటు జైలు శిక్ష తప్పదు. ఓటర్లను ఆకట్టుకునేలా వినోదాత్మక కార్యక్రమాలు చేపడితే రెండేళ్ల పాటు జైలు శిక్షతోపాటు జరిమానా కూడా విధించే అవకాశం ఉన్నది. ఎన్నికల నోటిఫికేషన్ అనంతరం గొడవలు, దొమ్మీలకు దిగితే ఆరు మాసాల జైలు శిక్షతోపాటు రెండు వేల జరిమానా విధించేలా నిబంధనలు రూపొందించారు. కుల, మత విద్వేషాలను రెచ్చగొట్టే రీతిలో వ్యవహరిస్తే మూడేళ్ళ జైలు శిక్ష లేదా జరిమానా తప్పదు. పోలింగ్ కేంద్రాలకు వంద గజాల లోపు ప్రచారం నిర్వహిస్తే, సంబంధిత అభ్యర్థికి రూ.250 జరిమానా విధించే అధికారం ఎన్నికల సంఘం కల్పించింది. ఎన్నికల కరపత్రాలు, గోడప్రతులపై ముద్రించిన వారి పేరు, చిరునామా లేకుంటే ఆరు నెలల జైలు శిక్ష లేదా రూ.2 వేల జరిమానా విధిస్తారు. ఓటర్లను ప్రలోభపెట్టేలా మద్యం, డబ్బులు పంపిణీ చేస్తూ పట్టుబడితే ఆరు నెలల జైలు శిక్షతో పాటు రూ.200 జరిమానా కూడా విధించనుంది. మైకులు, లౌడు స్పీకర్లతో ప్రచారం చేస్తూ శబ్ధ కాలుష్యానికి పాల్పడుతూ, ఇతరులకు ఇబ్బందులు కలిగించినట్లు ఫిర్యాదులు వస్తే, మూడు నెలల జైలు శిక్ష విధిస్తామని ఎన్నికల సంఘం ప్రకటించింది. అనుమతి లేకుండా ప్రచార వాహనాలు తిప్పితే సంబంధిత అభ్యర్థికి మూడు నెలల జైలు శిక్ష విధించవచ్చని నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. ప్రైవేటు సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు సంబంధిత సంస్థ యాజమాన్యం వేతనంతో కూడిన సెలవు మంజూరీ చేయకపోతే, శిక్షార్హులవుతారని ఎన్నికల సంఘం పేర్కొంటుంది. పోలింగ్‌లో తమకు అనుకూలమైన అభ్యర్థుల కోసం రిగ్గింగ్ చేయడం, దొంగ ఓట్లు వేసేందుకు ప్రయత్నించడం చేస్తే కఠినంగా శిక్షించేలా నిబంధనలు రూపొందాయి. నగదు, మద్యం, బంగారు, వెండి ఆభరణాలు ఓటర్లకు పంపిణీ చేసినా, కేసులతో పాటు శిక్షలు కూడా తప్పవని ఎన్నికల అధికారులు పేర్కొంటున్నారు. పోలింగ్ కేంద్రాల్లో అక్రమాలకు పాల్పడితే కనిష్టంగా ఏడాది, గరిష్టంగా మూడేళ్ళ వరకు జైలు శిక్ష, జరిమానా విధిస్తామని, ఈవీఎంలు ఎత్తుకెళ్ళే ప్రయత్నం చేస్తే ఏడాది పాటు జైలు శిక్ష అనుభవించాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు. ఎన్నికల సంఘం విడుదల చేసిన మార్గదర్శకాలను ఉటంకిస్తూ, జిల్లా ఎన్నికల సంఘం ఈ నిర్ణయాలను స్పష్టం చేస్తోంది.

## గంజాయి పట్టివేత

రాంనగర్, నవంబర్ 11 : రూ.లక్షా 50 వేల విలువైన 750 గ్రాముల ఎండు గంజాయిని తరలిస్తున్న ఓ వ్యక్తిని కరీంనగర్ ఎక్సైజ్ పోలీసులు శనివారం పట్టుకున్నారు. వారు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. రాజస్థాన్‌కు చెందిన హుకమా రామ్ పునియా కొద్ది కాలంగా బావుపేటలో నివాసం ఉంటూ రాజస్థాన్ నుంచి గంజాయిని తెచ్చి కరీంనగర్‌లోని పలు ప్రాంతాలకు వెళ్లి విక్రయిస్తున్నాడు. ఈ క్రమంలో కరీంనగర్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ విజయ్ భాస్కర్‌రెడ్డి, జిల్లా ఎక్సైజ్ అధికారి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఎక్సైజ్ స్టేషన్ కరీంనగర్ అర్బన్ సీఐ తాతాజీ నేతృత్వంలో రాంనగర్ వద్ద ఎక్సైజ్ పోలీసులు రూట్ వాచ్ నిర్వహించి, అతన్ని పట్టుకున్నారు. నిందితుడిని అరెస్ట్ చేసి కేసు దర్యాప్తు చేస్తున్నామని, అతడి వద్ద 750 గ్రాముల గంజాయిని, ఒక బైక్‌ని, మొబైల్ ఫోన్‌ని స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో ఎస్ఐలు నరేశ్, రూప, హెడ్ కానిస్టేబుళ్లు శ్రీకాంత్ రెడ్డి, కానిస్టేబుళ్లు జగన్, మహేశ్, రాము, శంకర్, ప్రేమలత పాల్గొన్నారు. గంజాయి నియంత్రణకు నిఘా బృందాలను ఏర్పాటు చేశారని, ఎవరైనా గంజాయికి సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే 871265 8808 నెంబర్‌కి సమాచారం ఇవ్వాలని ఎక్సైజ్ అధికారులు తెలిపారు.

# స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలి

**పోలీస్ అబ్జర్వర్ సతీశ్‌గణేశ్**



మాట్లాడుతున్న జిల్లా పోలీసు పరిశీలకుడు సతీశ్‌గణేశ్, పక్కన కలెక్టర్, ఇతర అధికారులు

కలెక్టరేట్/రాంనగర్, నవంబర్ 11: జిల్లాలో స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అధికార యంత్రాంగం చూడాలని జిల్లా పోలీస్ పరిశీలకుడు, ఉత్తరప్రదేశ్ అడిషనల్ డీజీపీ సతీశ్ గణేశ్ తెలిపారు. నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం ఆయన సాధారణ, పోలీస్ పరిశీలకులు, జిల్లా ఎన్నికల అధికారి, పోలీస్ కమిషనర్, నోడల్ అధికారులతో ఎన్నికల విధులపై సమీక్షించారు. ఈ సందర్భంగా పోలీస్ అబ్జర్వర్ సతీశ్‌గణేశ్ మాట్లాడుతూ, ఎన్నికల నియమావళి ఉల్లంఘన జరుగకుండా కట్టుదిట్టంగా వ్యవహరించాలని సూచించారు. గతంలో జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల అనుభవాలను పరిగణలోకి తీసుకుని, ప్రస్తుతం ఎన్నికల విధులు నిర్వహించాలన్నారు. జిల్లాలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి పోలీస్, రెవెన్యూ అధికారుల సమన్వయంతో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. పోలింగ్ పర్సెంటేజీని పెంచేందుకు సిబ్బంది సమష్టిగా వ్యవహరించాలన్నారు. అవసరమైన చోట అదనపు బలగాలను ఏర్పాటు చేయాలని, బ్యాంకు ఖాతాల ద్వారా ఎక్కువ మొత్తం, ఎక్కువ సార్లు జరిపిన లావాదేవీలపై దృష్టి సారించి ప్రతిరోజు నివేదికలు అందజేయాలని సూచించారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎన్నికల నిర్వహణ ఏర్పాట్ల గురించి వివరించారు. జిల్లాలో 18 ఏళ్లు నిండిన కొత్త ఓటర్ల నమోదు కోసం నియోజకవర్గం వారీగా ప్రత్యేక స్వీప్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని 23,880 మంది దివ్యాంగులు, 19,594 మంది వృద్ధుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టినట్లు వెల్లడించారు. హోమ్ ఓటింగ్‌లో భాగంగా బీఎల్‌వోల ద్వారా ఫాం 12డీ అందించినట్లు పేర్కొన్నారు. ఇందు కోసం నియోజకవర్గాల వారీగా నోడల్ అధికారులను కూడా నియమించినట్లు చెప్పారు. కొత్తగా నమోదు చేసుకున్న ఓటర్లకు గుర్తింపు కార్డులు పోస్టు ద్వారా, బీఎల్‌వోల ద్వారా సంబంధిత ఓటరుకు అందజేస్తున్నట్లు వివరించారు. నాలుగు నియోజకవర్గాల్లో 144 కేంద్రాల్లో 289 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించామన్నారు. వీటిలో 60 నుంచి 70 శాతం పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేయనున్నట్లు స్పష్టం చేశారు. ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసుకుని ఆయా సెగ్మెంట్ల ఆర్‌వోలకు ఈవీఎం, వీవీప్యాట్, సీయూలను అందించినట్లు తెలిపారు. నాలుగు నియోజకవర్గాల్లో 10,59,217 ఓటరు స్లిప్పులను కూడా సిద్ధం చేయిస్తున్నామన్నారు. జిల్లాలో వచ్చే ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. అభ్యర్థులకు అవసరమైన అనుమతులు జారీ చేయడంలో ఎలాంటి జాప్యం కలుగకుండా చూడడంతో పాటు ఉల్లంఘనలపై కూడా త్వరగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి మాట్లాడుతూ, జిల్లాలో ఏర్పాటు చేసిన వివిధ బృందాల ద్వారా ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చెక్‌పోస్టుల్లో ప్రతి వాహనాన్ని పరిశీలిస్తూ, పట్టుబడిన వాటిని ఆర్‌వోలకు అందిస్తున్నామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. సాధారణ పరిశీలకులు సీఆర్ ప్రసన్న, ఎంఆర్ రవికుమార్, ఖర్చుల పరిశీలకులు, డీఆర్‌వో పవన్‌కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనను విజయవంతం చేయాలి



మధురానగర్‌లో సీఎం సభా స్థలిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రవిశంకర్

- చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్
- మధురానగర్‌లో సభాస్థలం పరిశీలన

గంగాధర, నవంబర్ 11 : ఈ నెల 17న చొప్పదండి నియోజకవర్గంలో జరగనున్న సీఎం కేసీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పిలుపునిచ్చారు. గంగాధర మండలంలోని మధురానగర్ చౌరస్తాలో సీఎం సభ కోసం స్థలాన్ని శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో నాయకులు, కార్యకర్తలు బాధ్యత తీసుకుని సీఎం సభను విజయవంతం చేయడానికి కృషి చేయాలని సూచించారు. ఆరు మండలాల నుంచి దాదాపు లక్ష మందిని సభకు తరలించడానికి ప్రణాళిక చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వీర్ల వెంకటేశ్వర్‌రావు, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి, గంగాధర సింగిల్ విండో చైర్మన్ దూలం బాలగౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు, సర్పంచులు వేముల లావణ్య అంజి, మడ్లపెల్లి గంగాధర్, కంకణాల విజేందర్‌రెడ్డి, వేముల దామోదర్, నాయకులు అట్ల శేఖర్‌రెడ్డి, తోట నాంపెల్లి, రామిడి సురేందర్, ఇరుగురాల రవి పాల్గొన్నారు.

# వెలుగుపూల వేడుక

- నేడు దీపావళి
- కేదారేశ్వరీ వ్రతాలకు విశిష్టత

కమాన్‌చౌరస్తా, నవంబర్ 11: 'చీకటి' సర్వ దుఃఖాల చిహ్నం. 'వెలుగు' సకల సంతోషాల సంకేతం. కష్టాల్లోనూ సుఖాలను కలగనడం ఆశాజీవుల లక్షణం. ఇదే దివ్య దీపావళి సందేశం. ఇదిగో ఇదే స్ఫూర్తితో నేటి చిమ్మ చీకట్లను పూయించేందుకు జిల్లా ప్రజలు సిద్ధమయ్యారు. దివ్వెల మెరుపులు, పటాకల విరుపుల నడుమ వెలుగుల వేడుకను బుధవారం అంగరంగ వైభవంగా జరుపుకోనున్నారు.

**ఇదీ పురాణం..**

నరకాసురుడనే రాక్షస రాజు అనేక మంది యువతుల్ని చెరబట్టి, చిత్రహింసలకు గురిచేసేవాడు. ప్రజలను హింసిస్తూ ఆనందించేవాడు. అతనికి ఎదురే లేకుండా పోవడంతో భక్తజన బాంధవుడు శ్రీకృష్ణుడు నరకాసుర సంహారానికి బయల్దేరుతాడు. ఆ రాక్షస సంహారానికి తానూ తోడుగా వస్తానంటుంది సత్యభామ. ఆమే స్వయంగా రాక్షస సంహారం చేస్తుంది. దీంతో నరకుడి పీడ వదిలిన ప్రజలు దీపాలు వెలిగించి పండుగ జరుపుకుంటారు. ఆనాటి నుంచి అది ఆనవాయితీగా వస్తున్నదని పురాణాలు చెబుతున్నాయి.

**లక్ష్మీ గణపతి పూజ..**

దీపావళి రోజు సిరిసంపదలకు చిహ్నమైన లక్ష్మీదేవిని పూజిస్తారు. ఆమెతోపాటు పూజలందుకునే మరో దేవుడు గణపతి. అంటే అమావాస్య చీకట్లు అలుముకుంటుండగా, ప్రతి ఇంటా లక్ష్మీగణపతి పూజ మొదలుపెడతారు. భోగభాగ్యాలను ప్రసాదించుమని వేడుకుంటారు. అటుపై పటాకలు కాల్చడం మొదలుపెడతారు. దీంతో అప్పటి వరకు అంధకారం అలుముకున్న ఆకాశంలో దివ్య కాంతులు పూస్తాయి. చూసే అందరి మనస్సులూ ఆనంద డోలికల్లో తేలియాడుతాయి.

**నేడు కేదారేశ్వర వ్రతాలు.**

దీపావళి పండుగ సందర్భంగా ఆదివారం ఉదయం 4 గంటల నుంచి 8 గంటల వరకు మంగళహారతులు, సాయంత్రం 6.15 గంటల నుంచి రాత్రి 10.30 గంటల వరకు కేదారేశ్వర స్వామి వ్రతాలు (నోములు), ధనలక్ష్మీ పూజలు, మంగళ నీరాజనాలు, దీపావళి పూజలు జరుపుకోవాలని పురోహితులు చెబుతున్నారు. రాత్రి 11 గంటల నుంచి 12 గంటల లోపు ఉద్వాసన చేయడం మంచిదని పేర్కొన్నారు. సోమవారం ఉదయం 6.15 గంటల నుంచి 7.30 గంటల లోపు, 11 గంటల నుంచి 12.15 గంటల లోపు నోము ఉద్వాసన చేసుకోవచ్చని పురోహితులు తెలిపారు.